విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 08, మే 2025

కుట్టుమిషన్‌ల అవినీతిపై నిగ్గు తేల్చండి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చోటుచేసుకున్న బీసీ మహిళా కుట్టుమిషన్‌ల కోట్ల రూపాయల స్కాంపై నిగ్గు తేల్చాలని వైఎస్‌ఆర్సిపి బీసీ సెల్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వైఎస్‌ఆర్సిపి బనగానపల్లె నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బివి జగన్, కంబయ్య,నాయుడు తదితరులు నంద్యాల డిఆర్‌ఓ ఆఫీస్‌కి వెళ్లి స్కాంపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బీసీ సెల్ అధ్యక్షులు బివి జగన్ తదితరులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లక్ష మంది బీసీ మహిళల కుట్టు మిషన్ శిక్షణ, కుట్టుమిషన్ల అందజేతపై టెండర్లకు పిలిచిందన్నారు. ఒక్కొక్క మహిళా లబ్ధిదారునికి టెండర్‌లో రూ.23,000గా నిర్ణయించి,రూ.230 కోట్లతో కాంట్రాక్టర్ టెండర్ వేశారన్నారు. కాంట్రాక్టర్ ఒక్కో మహిళ శిక్షణకు ఔట్సోర్సింగ్‌కి చెల్లించినది రూ.3000, కుట్టుమిషన్‌కు రూ.4300లని, మొత్తం ఒక్కో మహిళా లబ్ధిదారునికి రూ.7300 ఖర్చు చేశారని తెలిపారు. కుట్టు మిషన్ల పంపిణీ శిక్షణ కోసం మొత్తం టెండర్ ఖర్చు చేయాల్సింది రూ.230 కోట్లు అయితే కాంట్రాక్టర్ రూ.73 కోట్లు మాత్రమే ఖర్చు చేసి, మిగిలిన రూ.167కోట్లను స్కాంచేశారని ఆరోపించారు. కుట్టు మిషన్లకు సంబంధించి టెండర్లలో 65 కంపెనీలు పాల్గొంటే 56కంపెనీలను రిజెక్ట్ చేశారని, మిగిలిన 9కంపెనీలలో టెండర్ ఫైనాన్స్ బిడ్ ఓపెన్ చేయకముందే ఆరు కంపెనీలను రిజెక్ట్ చేశారని తెలిపారు. మిగిలిన మూడు కంపెనీలలో కూటమి ప్రభుత్వంనకు చెందిన ఓ కాంట్రాక్టర్ మిగి లిన వారిని బెదిరించి దక్కించుకొని స్కాంచేశారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా తూతూ మంత్రంగా చేపట్టి బీసీ మహిళ కుట్టు మిషన్ల పంపిణీ శిక్షణలో రూ.167 కోట్ల స్కాం అవినీతిపై ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఓటరు నమోదుపై రాజకీయ పార్టీలు సహకరించాలి

విశాలాంధ్ర- నందికొట్కూరు : నందికొట్కూరు నియోజవర్గానికి సంబంధించి ఓటరు నమోదు, జాబితా నవీకరణకు వివిధ రాజకీయ పార్టీలు సహకరించాలని రెవిన్యూ డివిజనల్ అధికారి నాగజ్యోతి కోరారు. బుధవారం పట్టణంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త ఓటరు నమోదు, మార్పుచేర్పులు, తొలగింపునకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం ఇచ్చిందని, దీనిని సక్రమంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఎవరైనా చిరునామా, పోలింగ్ బూత్ మార్పు, చనిపోయిన వ్యక్తుల ఓటరు తొలగింపునకు స్థానిక బియల్వోను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ శ్రీనివాసులు, జూపాడుబంగ్లా తాసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, పగిడాల తాసిల్దార్ శివ రాముడు, పాములపాడు తాసిల్దార్ సుభద్రమ్మ, మిడుతూరు తాసిల్దార్ శ్రీనివాసులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి, రవీంద్రనాథ్ ఠాగూర్‌లకు ఘననివాళ్లు

విశాలాంధ్ర - డోన్ రూరల్ : డోన్ ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో బుధవారం అల్లూరి సీతారామరాజు వర్ధంతి, విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్టీయూ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అజాం బేగ్ హాజరయ్యారు. రాష్ట్ర కార్యదర్శి ఇక్బాల్ భాష, కవి రాజహంస డా.సురేష్ బాబు, ప్రజా కవి సి.దేవేంద్రప్ప మాట్లాడుతూ అగ్గి పిడుగు మన్నెం విప్లవ వీరుడు తెలుగు జాతి పౌరుషాన్ని ప్రపంచానికి చాటిన వీర కిశోరం మన అల్లూరి సీతారామ రాజు భారత స్వాతంత్ర ఉద్యమాన్ని విప్లవ పథం వైపు నడిపిన యోధుడు భరత మాత దాస్య శృంఖలాలను తెంచడానికి సాగిన సమరంలో ప్రాణ త్యాగం చేసిన అసమాన శూరుడు. మన్యం ప్రజల మాన ప్రాణ రక్షణకు తెల్ల దొరలను ఎదిరించిన యువ కిశోరం సీతారామరాజు ఆ మహావీరుడు సాగించిన సంగ్రామం గిరిజన జాతికే కాదు భారత దేశానికి ఆదర్శప్రాయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర,జిల్లా నాయకులు జివి రమణ, మౌలలి, ఎస్టీయూ డోన్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఓ.భాస్కర్, ఎ.విశ్వనాథ్, ఆర్థిక కార్యదర్శి మునీంద్ర, జిల్లా సిపిఎస్ కన్వీనర్ రెడ్డి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భారత సైన్యానికి శుభాకాంక్షలు : మంత్రి

విశాలాంధ్ర - బనగానపల్లె : "ఆపరేషన్ సింధూర్" పహల్గామ్ దుర్ఘటనలో మృతి చెందిన బాధితులకు భారత సైన్యం ఘన నివాళులు అర్పించిందని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బలమైన నాయకత్వంలో గొప్ప పోరాటంతో ఉగ్రవాదులను మట్టుబెట్టిన భారత్ సైన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదానికి ధీటుగా భారత్ సైన్యం చూపిన పోరాట స్ఫూర్తి దేశానికే గర్వకారణం అన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం : ఎస్సై

విశాలాంధ్ర - మిడుతూరు : క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని ఎస్‌ఐ ఓబులేసు అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా పోటీలు నిర్వహించడం వలన స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని అన్నారు. క్రీడా మైదానంలో క్రీడాకారులు గెలుపోవటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. అనంతరం క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రమణ హనుమన్న దాస్ ప్రకాష్ మధు హరి నవీన్ ఏబీఎస్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా దామోదరం సంజీవయ్య వర్ధంతి

విశాలాంధ్ర - నందికొట్కూరు : దళిత బాంధవుడు కీర్తిశేషులు ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య వర్ధంతి వేడుకలను బుధవారం నందికొట్కూరులోని మాలమహానాడు కార్యాలయం నందు అధ్యక్షులు పబ్బతి శివప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంజీవయ్య మునేయ్య, సుంకులమ్మ దంపతులకు జన్మించిన ఇతని జీవితం అందరికి ఆదర్శనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాగన్న, ఉపాధ్యక్షులు విల్సన్, తాలూకా ఉపాధ్యక్షులు రాజు, మాల మహానాడు సీనియర్ నాయకులు నాగేంద్ర, మాలమహానాడు నాయకులు పరమేష్,పాలమర్రి నాగరాజు, మల్లికార్జున, ఫ్రాంచిస్ తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజు ఆశయ సాధనకు కృషి చేద్దాం

విశాలాంధ్ర-పాణ్యం : అల్లూరి సీతారామరాజు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ అధికారి ప్రకాష్ ప్రకాష్ అన్నారు. ఈసందర్భంగా మండల కేంద్రంలో గల శాఖ గ్రంథాలయం నందు బుధవారం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ప్రకాష్, స్థానిక గ్రంథాలయ అధికారిని భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు తన జీవితాన్ని భారతీయుల స్వేచ్ఛ జీవనానికి బ్రిటిష్ వారిని ఎదిరించి ప్రాణత్యాగం చేశారన్నారు. ఉపాధి కల్పన అధికారి శివారెడ్డి,విద్యార్థిని విద్యార్థులు,పాఠకులు పాల్గొన్నారు.

ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

విశాలాంధ్ర-అవుకు : మండల కేంద్రమైన అవుకు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో బుధవారం వాసవి మాతా జయంతి వేడుకలను ఆర్యవైశ్య సోదరులు ఘనంగా నిర్వహించారు. వాసవి మాత జయంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మేడం ఆంజనేయులు ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకు మార్చన, సహస్రనామార్చన, పాలాభిషేకం, పుష్పాభిషేకం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వాసవి మాత జయంతి సందర్భంగా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు జూటూరు రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో మహిళలు అమ్మవారిని కీర్తిస్తూ ఆలపించిన భక్తి గీతాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లెల ఆంజనేయులు, బుగ్గరపు రామాంజనేయులు, బుర్కల సుబ్రహ్మణ్యం, పద్మనాభం, జూటూరు సత్యనారాయణ, జీవి సుబ్రహ్మణ్యం, మేడం రవిశంకర్, మారం రమణ, విశ్వనాథం సుబ్రహ్మణ్యం, సన్నిధి సుధాకర్, వీరయ్య, తిరుపతయ్య, ప్రవీణ్, తాలేపల్లి జనార్ధన్, బాబి, రత్నమయ్య నాగ సుబ్రహ్మణ్యం, కొండూరు సురేష్, సుబ్బయ్య,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల ఆర్థిక సాయం

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రానికి చెందిన వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన పూజారి విజయ భాస్కర శర్మ ఇంట్లో గత శుక్రవారం రాత్రి ఆకస్మికంగా అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇంటికి తీవ్ర నష్టం వాటిల్లింది, ఇందుకు స్పందించిన ఆర్యవైశ్య సంఘం, గ్రామ ఆర్యవైశ్యులు బుధవారం ఆయనకు రూ.1,25,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. విజయ భాస్కర శర్మ కుటుంబం గత కొన్నేళ్లుగా దేవస్థానంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ ప్రమాద విషయం తెలిసిన వెంటనే ఆర్యవైశ్యులు ఐకమత్యంగా ముందుకొచ్చి తమ వంతుగా అమ్మవారి జయంతిని పురస్కరించుకొని పూజారి కుటుంబ సభ్యులకు సహాయం అందజేసారు. ఈ సందర్భంగా పూజారి కుటుంబ సభ్యులు ఆర్యవైశ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంగ్లీషు షార్ట్ హ్యాండ్ హై స్పీడ్ పరీక్షల్లో ఆళ్లగడ్డ విద్యార్థి ప్రతిభ



విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఉభయ రాష్ట్రాలు నిర్వహించిన ఇంగ్లీషు షార్ట్ హ్యాండ్ హైస్పీడ్ పరీక్షల్లో పట్టణానికి చెందిన నొస్సం మునీర్ అహ్మద్ మంచి మార్కులు సాధించి ప్రతిభను చాటుకున్నారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 16వ తేదీన చెన్నైలో తమిళనాడు ప్రభుత్వ టెక్నికల్ బోర్డు నిర్వహించిన ఇంగ్లీషు షార్ట్ హ్యాండ్ హై స్పీడ్ పరీక్షల్లో ఫస్ట్ క్లాసులో ఉత్తీర్ణత సాధించాడు. అలాగే ఈనెల మార్చి 8న గుంటూరులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ టెక్నికల్ బోర్డు నిర్వహించిన ఇంగ్లీష్ షార్ట్ హ్యాండ్ హై స్పీడ్ పరీక్షలో సెకండ్ క్లాసులో ఉత్తీర్ణత సాధించాడు. రెండు రాష్ట్రాల ఫలితాలు ఇటీవలే వెలువడ్డాయి. ఒకే సంవత్సరంలో ఉభయ రాష్ట్రాల (ఆంధ్రప్రదేశ్, తమిళనాడు) ఇంగ్లీష్ షార్ట్ హ్యాండ్ హై స్పీడ్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన మునీర్ అహ్మద్‌ను పలువురు అభినందించారు.

దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తా

డాక్టర్ రవికృష్ణకు దివ్యాంగుల ఆత్మీయ సత్కారం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడిగా ఎన్నుకోబడినందుకు, గత నెల 16న కందుకూరి వీరేశలింగం జయంతి, తెలుగు నాటక రంగ దినోత్సవం కార్యక్రమంలో విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్రస్థాయి కందుకూరి ప్రతిష్టాత్మక రంగస్థల పురస్కారం అందుకున్న డాక్టర్ రవికృష్ణను నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు శాలువాలు, పూలమాలలతో, జ్ఞాపికతో సత్కరించి బుధవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంపీవి రమణయ్య, ప్రధాన కార్యదర్శి రామలింగం, ప్రోగ్రాం కోఆర్డినేటర్ హనీఫ్ ఖాన్, ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, వెంకటరావు, రంగస్వామి, అవుకు రంగడు,సంయుక్త కార్యదర్శులు మధు కుమార్, ఇంతియాజ్, వీరభరతుడు, దివ్యాంగుల ఉద్యోగ విభాగం కన్వీనర్ రామ కిషోర్, మహిళా విభాగం కన్వీనర్లు కళ్యాణి, రమజాబి , కార్యాలయ కార్యదర్శి అలా మధు, కార్యవర్గ సభ్యులు చలపతి, శ్రీనివాసులు, దుర్గారావు, కిరణ్ కుమార్, నబి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగున గుంతలే

తరుచూ ప్రమాదాలు
ఇబ్బందుల్లో ప్రయాణీకులు

విశాలాంధ్ర - శిరివెళ్ల : నిత్యం రద్దీగా సంచరించే రహదారి నేడు గుంతల మయంగా మారింది. ఆదారిలో ప్రయాణం నిత్యం నరకంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తరచూ ప్రమాదాలు ఎదురవుతున్నాయని శిరివెళ్ల మండలం వీరారెడ్డిపల్లి కోటపాడు తదితర గ్రామాల ప్రజలు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శిరివెళ్ల మండలం 40వ జాతీయ రహదారి నుండి వీరారెడ్డిపల్లి కోటపాడు మీదుగా యాలూరుకు వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారింది. సుమారు 20సంవత్సరాల క్రితం వేసిన రహదారి తరచూ ప్యాచ్ వర్క్‌లకు పరిమితం అయ్యి నేడు అడుగడుగునా గుంతలు ఏర్పడి అధ్వానంగా మారింది. ఈ రహదారిపై అధికారులు ప్రజాప్రతినిధులు ప్రముఖులు నిత్యం ప్రయాణిస్తున్నప్పటికి రహదారిని బాగు చేసే చర్యలు మాత్రం తీసుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. శిరివెళ్ల నుండి గోస్పాడు కోవెలకుంట బనగానపల్లి తదితర ప్రముఖ మండల కేంద్రాలకు వెళ్లాలన్న ఈ రహదారి పైనే ప్రయాణించాల్సి రావడం జరుగుతున్నది. రహదారి మరమ్మతుల కోసం గానీ నూతన రహదారి నిర్మాణానికి గాని అధికారులు ప్రజాప్రతినిధులు నిధుల విడుదలకు ఆసక్తి చూపకపోవడం ప్రయాణికులకు శాపంగా మారిందని పలువురు పేర్కొంటున్నారు. శిరివెళ్ల మెట్ట నుండి యాళ్ళూరు వెళ్లే దారి పూర్తి అధ్వాసంగా తయారై వ్యవసాయ రైతులకు కూలీలకు బాటసారులు రాకపోకలకు అధిక సమయం పట్టడమే కాకుండా తరచూ ప్రమాదాలు ఎదురవుతున్నాయని వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని తెలిపారు. నిత్యం బిజీ బిజీగా సంచరించే రహదారి ప్రభుత్వాలు మారుతున్న, పాలకులు మారుతున్న, శిరివెళ్ల మెట్ట నుండి యాలూరుకు వెళ్లే రహదారి పరిస్థితి మాత్రం మారడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రహదారికి ఇరువైపులా పచ్చని చెట్లు పంట పొలాలు చల్లని వాతావరణంలో కోనసీమను మైమరిపించే విధంగా ఉండే ఈ రహదారిపై గతంలో ప్రయాణం ఆహ్లాదకరంగా ఉండేదని నేడు నరకయాతనగా మారుతున్నదని యాలూరు కోటపాడు వీరారెడ్డి పల్లి శిరివెళ్ళ తదితర గ్రామాల ప్రజలు ప్రయాణికులు పేర్కొంటున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు ఈ రహదారి వైపు దృష్టి పెట్టి డబుల్ బీటీ రోడ్డు నిర్మాణానికి కృషి చేయాలని కోరారు.

ఆకస్మిక విపత్తులపై మాక్ డ్రిల్ నిర్వహించండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : భారతదేశం-పాకిస్తాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆకస్మిక విపత్తులపై నంద్యాల పట్టణంలో మాక్ డ్రిల్ నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాలు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలలో మాక్ డ్రిల్ నిర్వహణపై సంబంధించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్, ఎస్పిలు మాట్లాడుతూ మాక్ డ్రిల్ అనేది ఉగ్రవాద దాడులు, ప్రకృతి వైపరీత్యాలు లేదా సామూహిక ప్రమాదాల వంటి సంక్షోభాలను ఎదుర్కోవడంతో పాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేసి అవగాహన కల్పించేందుకు ఉపయోగపడుతుందన్నారు. మాక్ డ్రిల్స్ విపత్తు నిర్వహణ ప్రమాదం సంభవించినప్పుడు ఏరీతిలో అనుసరిస్తామో అదే రీతిలో నిర్వహించాలని అగ్నిమాపక సిబ్బంది ఆదేశించారు. విపత్తు ఎదుర్కొనే సమయంలో ప్రజలంతా ఒకే చోట గుమ్మికూడకుండా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలు పాఠశాలలు, కార్యాలయాలు, ఆసుపత్రులు, ప్రజా స్థలాల్లో నిర్వహించడం తద్వారా అందరూ విపత్తు సమయంలో సరైన చర్యలు తీసుకోగలరన్నారు.

రామ్ నాథ్ థియేటర్ సర్కిల్‌లో మాక్ డ్రిల్స్ నిర్వహణ : బుధవారం నంద్యాల పట్టణంలోని రామ్ నాథ్ సెంటర్‌లో అనుకోని విపత్తులు సంభవించినప్పుడు ఎదుర్కొనేందుకు, ప్రజల్లో అవగాహన తీసుకొచ్చేందుకు సంబంధిత శాఖలు మాక్ డ్రిల్స్ నిర్వహణ కార్యక్రమం సంబంధిత అధికారులు కన్నులకు కట్టినట్లుగా చూపించారు. మాక్ డ్రిల్ ద్వారా అత్యవసర పరిస్థితులను అనుకరించే సాంకేతిక శిక్షణా కార్యక్రమని ఈ తరహా మాక్ డ్రిల్స్ విపత్తులు లేదా అత్యవసర సంఘటనల సమయంలో సన్నద్ధతను పెంచడానికి ఉపకరిస్తుందన్నారు. విపత్తు సమయంలో తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించి తద్వారా ప్రజలు గందరగోళానికి గురి కాకుండా త్వరగా స్పందించగలరన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఏఎస్పీ మంద జవాలి అల్ఫోన్స్, డిఆర్‌ఓ రాము నాయక్, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్లు, పట్టణ తాసిల్దార్లు, సాయుధ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : స్వాతంత్ర సముపార్జన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా డిఆర్‌ఓ వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రవికుమార్, జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణమూర్తి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర - బనగానపల్లె : పట్టణంలోని భానుముక్కల వీధిలో ఉన్న ప్రభుత్వ స్థలాలను జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, తాహసిల్దార్ నారాయణరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా బనగానపల్లె మండల తహసిల్దార్ నారాయణరెడ్డి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు భానుముక్కల వీధిలో పేదలకు ఇళ్లస్థలాలు మంజూరు చేసేందుకు కావాల్సిన స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. కొన్ని సంవత్సరాలు నుంచి పట్టణంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు కాకపోవడంతో ఇళ్ల స్థలం లేని నిరుపేదలు ఆశగా ఎదురుచూస్తున్నారన్నారు.

హత్య కేసులో ముగ్గురు నిందితులు అరెస్ట్

48 గంటల్లో హత్య కేసును ఛేదించిన పోలీసులు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని రుద్రవరం మండలం చిన్న కంబలూరు గ్రామంలో ఈనెల 4న జరిగిన చెన్నూరు రమేష్ హత్య కేసులో నిందితులను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ ప్రమోద్ తెలిపారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో సిరివెళ్ల సిఐ దస్తగిరి బాబుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి ప్రమోద్ మాట్లాడుతూ ఈనెల 4న రాత్రి చిన్న కంబలూరు గ్రామానికి చెందిన చెన్నూరు రమేష్‌ను అశోక్, పెద్ద మద్దిలేటి తో పాటు మరో కొంతమంది కత్తితో తన భర్త గొంతు కోసి చంపారని భార్య గుమ్మల్ల లక్ష్మీదేవి రుద్రవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగింది. హతుడు ప్రేమ వ్యవహారం కారణంగా తమ పరువుకు భంగం జరిగిందని భావించి వెంకటపతి, అశోక్‌లు ఈ దారుణానికి ఒడిగట్టారని డిఎస్పి తెలిపారు. తలారి మద్దిలేటి అనే వ్యక్తికి రూ.30 వేలు ఇచ్చి రెక్కి నిర్వహించేలా చేసి సమాచారం తెలుసుకునేవారు. ఈనెల 4వ తేదీన రాత్రి 8:30 నిమిషాలకు రమేష్ అతని తమ్ముడితో కలిసి గ్రామ శివారులో ఒక తోటలో ఉన్నారన్న సమాచారం అందుకొని తండ్రి కుమారుడు ద్విచక్ర వాహనంలో అక్కడికి చేరుకుని కత్తితో దాడి చేసి హతమార్చారన్నారు. ఈ సంఘటనపై సిరివెళ్ల సిఐ దస్తగిరి బాబు, ఎస్సై వరప్రసాద్ రెండు బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేసి నిందితులు ఆలకుంట్ల అశోక్ (21), ఆలకుంట్ల వెంకటపతి(21), తలారి పెద్ద మద్దిలేటి (49) లను చిన్న కంబలూరు మెట్ట వద్ద ఉన్న కాశిరెడ్డి ఆశ్రమం వద్ద బుధవారం అదుపులోకి తీసుకోవడం జరిగింది అన్నారు. వారు తమ నేర అంగీకారంను పంచాయతీదారుల సమక్షంలో నమోదు చేయడం జరిగింది. నేరానికి ఉపయోగించిన పిడిబాకు,హొండా మోటార్ సైకిల్, ఆటో, మూడు సెల్ ఫోన్ లను వారి నుండి స్వాధీనం చేసుకొని కోర్టుకు హాజరు పరిచినట్లు డిఎస్పి ప్రమోద్ తెలిపారు. 48 గంటల్లోనే ఈ కేసును చేదించిన సిరివెళ్ల సిఐ దస్తగిరిబాబు, సిరివెళ్ల ఎస్సై చిన్న పీరయ్య, రుద్రవరం ఎస్సై వరప్రసాద్ ను డీఎస్పీ అభినందించారు.

గృహ నిర్మాణాల పనులు వేగవంతం చేయండి

విశాలాంధ్ర - చాగలమర్రి : ప్రభుత్వ లే అవుట్లలో గృహ నిర్మాణాల పనులు వేగవంతం చేసి ఈ నెల చివరి కల్లా పూర్తయ్యేలా కృషి చేయాలని జిల్లా హౌసింగ్ పీడీ హరిహ హరిహరగోపాల్ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్,ఇంజనీరింగ్ సహాయకులతో సమీక్షా సమావేశం ఆయన బుధవారం నిర్వహించారు. అనంతరం 5వ సచివాలయ సమీపంలో గల లబ్ధిదారలతో చర్చించి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 9,432 పక్కాగృహాలకు గాను 4,500 గృహాలు పూర్తయ్యాయన్నారు. గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వం ఎస్సీ, బీసీలకు రూ.50వేలు, ఎస్‌టీలకు రూ .75వేలు, చెంచులకు లక్ష రూపాయలు అదనపు సహాయం మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేంద రాజేంద్ర ప్రసాద్,డిప్యూట డిప్యూటీ ఎంపీడీఓ తాహిర్‌హుసేన్, హౌసింగ్ ఏఈ నరసింహరావు,వర్క్‌ఇన్‌స్పెక్టర్ ఓబులేసు,ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి

విశాలాంధ్ర - మిడుతూరు : గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలని ఎంపీడీవో మెసేజ్ రామయ్య సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల ఎనిమిదో తేదీ నుండి పదవ తేదీ వరకు మూడు రోజులపాటు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో మంచినీటి ట్యాంకులను శుభ్రపరిచి నీటికి క్లోరినేషన్ చేయడంతో పాటు నీటి పరీక్ష నిర్వహించాలని సూచించారు. నీటి పరీక్షలు నిర్వహించి రికార్డులలో నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు.

వైభవంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : పట్టణ పరిధిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం నిర్మాణం చేపట్టి 75సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలో భాగంగా నాలుగవ రోజు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎల్లాల సతీష్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఎనిమిది గంటలకు పంచామృత అభిషేకం, రుద్రాభిషేకం, చండీ హెూమం, గాయత్రి హెూమం నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలో అమ్మవారికి బీవీ ప్రసాద్ రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించి పంచామృత అభిషేకంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం ఆర్యవైశ్య సంఘం వారు పెండేకండి సుబ్రహ్మణ్యం, కర్నాటి అభిలాష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలో భాగంగా 50 మంది ఆర్యవైశ్య సంఘం మహిళలకు మహిళా సంఘ ఆధ్వర్యంలో ఒడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 7గంటల నుండి అమ్మవారిని గ్రామోత్సవ కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా నిర్వహించిన కల్చరల్ ప్రోగ్రామ్స్ ఎంతో మందిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెండేకంటి సుబ్రహ్మణ్యం దంపతులు, పెండేకంటి నాగరాజు దంపతులు, కాలువ శివ నాగేంద్ర దంపతులు, కర్నాటి అభిలాష్ ఆర్యవైశ్య యువజన సంఘనాయకులు, మహిళలు పాల్గొన్నారు.

పోతులూరి వీరబ్రహ్మేంద్రుడి ఆరాధన వేడుకలు ప్రారంభం

విశాలాంధ్ర - బనగానపల్లె : జగద్గురు విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 332వ ఆరాధన వేడుకలు ఘనంగా ప్రారంభమైనాయి. బుధవారం పట్టణ శివారులో నంద్యాల రహదారుల గల నెలమటము నందు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామికి సుప్రభాతం, నాదస్వరం, ద్వార పూజలు, పంచామృత అభిషేక అష్టోత్తర శతనామ పూజలు, సహస్రనామ, బిల్వార్చన, పూజలు, తదుపరి స్వామివారి శిష్యురాలు గరిమిరెడ్డి అచ్చమాంబ వారి ఇంటి నుండి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 332వ సంవత్సరపు జీవ సమాధి జ్ఞాపక పతాకం తీసుకువచ్చారు. అనంతరం పతాక విస్కరణ, తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 08, మే 2025

సివిల్ డిఫెన్స్ మాక్‌డ్రిల్ నిర్వహించాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ జిల్లాలోని కీలక ప్రదేశాల్లో సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఫైర్, ఎన్‌సీసీ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మినిస్ట్రీ ఆఫ్ హెూమ్ అఫైర్స్ ద్వారా మాక్ డ్రిల్ నిర్వహించాలని ఆదేశాలు వచ్చాయన్నారు. జిల్లాలో ఓర్వకల్లు ఎయిర్పోర్ట్, ఇతర పారిశ్రామిక ప్రాంతాలు, డీఆర్డీవో, మంత్రాలయం దేవాలయం చుట్టు పక్కల గ్రామాలు, కొండారెడ్డి బురుజు ప్రాంతం తదితర ముఖ్యమైన ప్రదేశాల్లో ఈ రోజు సాయంత్రంలోపు మాక్ డ్రిల్ నిర్వహించి నివేదిక అందచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ డివిజన్ అధికారులు,పోలీస్, ఫైర్, ఎన్‌సీసీ అధికారులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ ఆదేశించారు. అడిషనల్ ఎస్పీ, సబ్ కలెక్టర్, ఆర్డీవోలతో ఈ అంశంపై మాట్లాడారు. టెలి కాన్ఫరెన్స్ లో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అడిషనల్ ఎస్పీ, డీఆర్వో వెంకట నారాయణమ్మ, ఆర్డీవోలు భరత్ నాయక్, సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుడు పారిశ్రామిక వేత్త కావాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ప్రతి చేనేత కార్మికుడు ఒక పారిశ్రామిక వేత్త కావాలని చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో చేనేత కార్మికుల ఐడీ కార్డులు, సొసైటీ ఏర్పాటు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చేనేత కార్మికులు సొసైటీలుగా ఏర్పాటై ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. సొసైటీ లుగా ఏర్పడినప్పుడే ముద్ర రుణాలు, హెల్త్ ఇన్సూరెన్స్, యార్న్ సబ్సిడీ వంటి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందని ఆమె అన్నారు. అనంతరం కలెక్టర్ రంజిత్‌బాషా, ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డిలు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలలో ఉండే చేనేత మహిళలను 30 మందిని కలిపి ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్డిఏ, మెప్మా పీడీలను ఆదేశించారు. ఇందుకు సంబంధించి గ్రూపు సభ్యులతో సమావేశాన్ని నిర్వహించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, హ్యాండ్లూమ్ ఏడీ నాగరాజా రావు, ఎమ్మిగనూరుచేనేత కార్మికులు, మెప్మా పీడీ నాగ శివ లీల, డిఆర్డియే ఎపిడి, ఎల్డీఎం పాల్గొన్నారు.

ఓటరు నమోదుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : కర్నూలు నియోజకవర్గానికి సంబంధించి ఓటరు నమోదు, జాబితా నవీకరణకు రాజకీయ పార్టీలు సహకరించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు కోరారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ కొత్త ఓటరు నమోదు, మార్పుచేర్పులు, తొలగింపునకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం ఇచ్చిందని, దీనిని సక్రమంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఎవరైనా చిరునామా, పోలింగ్ బూత్ మార్పు, చనిపోయిన వ్యక్తుల ఓటరు తొలగింపునకు స్థానిక బియల్వోను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

తాలూకా స్థాయి బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మండల పరిధిలోని చిన్నకడబూరు గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 13న తాలూకా స్థాయి బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కంపాడు లక్ష్మన్న, బోజరాజు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ బండలాగుడు పోటీలలో కిలారి దేశపు కాడెద్దులకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి రూ.15వేలు, రెండో బహుమతిగా ఎంజీ నరసన్న రూ.10 వేలు, మూడో బహుమతిగా కలుగొట్ల లక్ష్మన్న రూ.8 వేలు, నాల్గో బహుమతిగా వీబీకే బుసిరెడ్డి 5వేలు అందజేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల కాడెద్దుల యజమానులు ఈ నెల 13 ఉదయం 8 గంటలలోపు రూ.500 రూపాయలు ప్రవేశ రుసుము చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 7702213396ను సంప్రదించాలని కోరారు.

టీకాలు తప్పనిసరిగా వేయించాలి

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: నగరంలోని ఇందిరమ్మ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలోని డ్రైవర్స్ కాలనీ 93 సచివాలయయం నందు జరుగుతున్నటీకాల కార్యక్రమంలో డెమో శ్రీనివాసుల శెట్టి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ మరియు పిల్లలకు వ్యాదినిరోధక టీకాలు వ్యాధుల బారిన పడకుండా రక్షణ కల్పిస్తాయని, కాబట్టి తల్లులు తమ పిల్లలకు సమయానుసారంగా వ్యాదినిరోధక టీకాలు వందశాతం ఇప్పించాలని తెలిపారు. భవిష్యత్తులో పిల్లలు ప్రాణంతక వ్యాదుల భారి నుండి రక్షణ కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో చంద్రసేకర్ రెడ్డి, ఆరోగ్య కార్యకర్త సత్యకళ, ఆశా కార్యకర్తలు తబిత , జాకీరాబేగం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి సీతారామ రాజు వర్ధంతి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అల్లూరి సీతారామ రాజు చిత్రపటానికి కర్నూలు ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్ పూలమాల వేసి, ఘనంగా నివాళి అర్పించారు. భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి సీతారామరాజు పాత్ర కీలకమైందని, పరిమిత వనరులతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన పోరాటయోధుడని ఏఆర్ అడిషనల్ ఎస్పీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు జావేద్, నారాయణ, ఆర్ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

విశాలాంధ్ర -చిప్పగిరి: గ్రామీణ ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవని చిప్పగిరి సబ్ ఇన్స్పెక్టర్ ఏపీ శ్రీనివాసులు హెచ్చరించారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు చిప్పగిరి గ్రామ సర్పంచ్ దాసరి గోవిందరాజులు నూతనంగా చిప్పగిరి సబ్ ఇన్స్పెక్టర్ గా ఏపీ శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టడంతో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ ఏపీ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ప్రోత్సహించిన వారిపై ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గ్రామాలలో ఎలాంటి గొడవలకు కావివ్వకుండా శాంతి భద్రతాలపై ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో గ్రామాల ప్రజలు గొడవలకు తావివ్వకుండా శాంతి యుతంగా సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

ఆపరేషన్ సిందూర్‌పై హర్షం వ్యక్తం చేసిన ఎంపీ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడికి భారత్ ఆపరేషన్ సింధూర్ పేరుతో కౌంటర్ దాడి చేయడంపై కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పాక్, పీవోకేలోని 9 ప్రాంతాల్లో భారత్ ఆర్మీ మెరుపు దాడులు చేయడంతో వంద మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని, అందులో కీలక ఉగ్ర నేతలు హతమయారన్నారు. పాక్‌పై భారత్ జరిపిన దాడి ప్రతి భారతీయుడు హర్షించ దగ్గ విషయమని, పహల్గామ్ ఉగ్రవాదుల దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుందన్నారు. ఉగ్రవాదుల దాడిలో మరణించిన 26 మంది ఆత్మలు ఆపరేషన్ సింధూర్‌తో శాంతించి ఉంటాయన్నారు. ఇక భారత్‌పై ఎవరు దాడి చేయాలన్న భయపడేలా యుద్ధం చేస్తున్న ప్రధాని మోదీకి ప్రతి భారతీయుడు అండగా నిలవాలన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర - ఆస్పరి : మండల పరిధిలోని చిరుమాన్ దొడ్డి గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎమ్మెల్) లిబరేషన్ జిల్లా నాయకులు బోయ మునుస్వామి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు గ్రామస్తులతో కలిసి కాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య రోజు రోజుకు తీవ్రమవుతుందని చాలాసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పగలనకా రాత్రి అనక తాగునీటి కోసం జాగరణ చేస్తున్నామని, బిందె నీటి కోసం బండి కట్టాల్సిందేనని తెలిపారు. నాగనాథ హళ్లి వాటర్ స్కీమ్ పైప్ లైన్ లీకేజీల దగ్గరకు వెళ్లి బురద నీటిని తెచ్చుకొని తాగుతున్నామని వాపోయారు. గత మూడు నెలల నుంచి గ్రామ ప్రజల బాధలు రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు అర్థం చేసుకోలేదని తక్షణమే చిరుమాను దొడ్డి గ్రామానికి ట్యాంకర్ల ద్వారా త్రాగు నీటిని సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, లక్ష్మీనారాయణ, రంగన్న, స్వామి, పోతప్ప, ప్రకాష్‌లు పాల్గొన్నారు.

ఘనంగా వాసవీ మాత జయంతి

విశాలాంధ్ర-హెూళగుంద: మండల కేంద్రంలో బుధవారం మండల ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు సింగంశెట్టి కృష్ణమూర్తి శెట్టి ఆధ్వర్యంలో వాసవి మాత జయంతి ఘనంగా జరిగింది. ఆర్యవైశ్య సంఘం నాయకులు, భక్తులు ఊరు పెద్ద బావి వద్ద గంగమ్మ పూజ నిర్వహించి వెండి రథంలో అమ్మవారి ని కూర్చోబెట్టి మేలతాళాలతో, 101 ముత్తైదువుల కళాశాలతో పురవీధుల్లో ఊరేగిస్తూ అమ్మవారి దేవాలయానికి చేరుకున్నారు. భక్తులతో వాసవి మాత ఆలయం కిటకిటలాడింది. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వాసవి మాతకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు సింగంశెట్టి కృష్ణమూర్తి శెట్టి, శేషయ్య శెట్టి, పద్దు శెట్టి, పా లయ్య శెట్టి, ప్రకాశెట్టి పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ఆధ్యాత్మిక ప్రవృత్తి వల్ల మానసిక ప్రశాంతత

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : చిన్మయ మిషన్ కర్నూలు శాఖ, లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్‌ల సంయుక్తంగా బుధవారం స్థానిక వెంకట రమణ కాలనీ చిన్మయ ప్రభావలిలో ఆధ్యాత్మికత- దేశభక్తిని సూచించే చిత్రలేఖన పోటీలను నిర్వహించి సర్టిఫికెట్లు, బహుమతులను విజేతలకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చిన్మయ మిషన్ శిబిరాచార్యులు పూజ్య స్వామిని సుప్రీమానంద సరస్వతి మాట్లాడుతూ చిన్నారులకు ఆధ్యాత్మికత ప్రాముఖ్యతను తెలిపేందుకు ఈ వేసవి సంస్కార సాధనా శిబిరం ఉపయోగపడుతుందన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్ ప్రతినిధి లయన్స్ మాజీ జిల్లా అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ, నైస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ ధ్యానం వల్ల ఏకాగ్రత పెరుగుతుందని, చిన్నారుల్లో మానవతా విలువలను పెంచడం కోసమే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

స్మశానానికి స్థలం కేటాయించండి..

విశాలాంధ్ర - నందవరం: పూలచింత గ్రామంలో స్మశానానికి స్థలం కేటాయించాలని టీడీపీ సీనియర్ నాయకులు, సర్పంచ్ బండే గురు స్వామి కోరారు. బుధవారం తహసీల్దార్ కె.శ్రీనివాసులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గ్రామంలో స్మశాన వాటిక లేక ప్రజలు చనిపోయిన వారికి పుడ్చడానికి ఇబ్బందిగా వుందని, ఆధునిక కాలంలో కర్మ భూమి లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. స్మశాన వాటిక సమస్య ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి దృష్టికి తీసుకవేళ్ళమని వారు కూడా త్వరలో సమస్యను పరిష్కరిస్థానాన్ని మాట ఇచ్చారు. అధికారులు కూడా వెంటనే స్పందించి స్మశానానికి స్థలాన్ని చూసి, ఎమ్మెల్యే బివిజే దృష్టికి తీసుకు వెళ్ళితే, సమస్యను పరిష్కారించేందుకు కృషి చేస్తారని తెలిపారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

విశాలాంధ్ర - సి.బెళగల్: వ్యవసాయ, రెవెన్యూ అధికారులు రెవెన్యూ అధికారులు కలిసి సమన్వయంతో పని చేయాలని మండల తహశీల్దార్ పురుషోత్తముడు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నందు మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ అధ్యక్షతన, మండల రెవెన్యూ అధికారి పి.పురుషోత్తముడు అధ్వర్యంలో కౌలు రైతులకు గ్రామ సభ నిర్వహించడం జరిగినది. ఈ సభలో తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి భూమిలేని రైతులు వారు సాగు చేస్తున్న భూమికి కచ్చితంగా కౌలు పత్రం భూయజమాని దగ్గర నుంచి తీసుకొని కౌలు అర్హత కార్డు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వీరన్న గౌడ్, ఆయా గ్రామాల వ్యవసాయ, రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి...

విశాలాంధ్ర-పత్తికొండ: కార్మికులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి జ్యోష్ణ సూచించారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో గ్రామ పంచాయతీ కార్మికులకు ఈ వో నరసింహులు అధ్యక్షతన న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల తో పాటు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వై.మధు బాబు తదితరులు పాల్గొన్నారు.

కారు.. బైకు.. ఢీ

• ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు • ప్యాలకుర్తి వద్ద రోడ్డు ప్రమాదం

విశాలాంధ్ర - కోడుమూరు : కర్నూలు-కోడుమూరు రహదారిలోని ప్యాలకుర్తి గ్రామ స్టేజి సమీపంలో కారు - బైకు ఢీకొన్న ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా మరొక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం సాయంత్రం కర్నూలు రహదారిలోని ప్యాలకుర్తి స్టేజి వద్ద కారును ఢీకొన్న ప్రమాదంలో బైక్‌పై వెళుతున్న ఆస్పరి మండలం పలుకూరు బండ గ్రామానికి చెందిన గొల్ల వీరేష్ (35) అనే వ్యక్తి మృతి అక్కడికక్కడే మృతి చెందాడు.అదే దారిలో మరో బైక్‌పై వెళుతున్న మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. బుధవారం సాయంత్రం కర్నూలు వైపు నుంచి బైక్ నెంబర్ ఏపీ 39 జేపీ 4413 నెంబర్ గల బైక్‌ఇపైన పలుకూరు బండ గ్రామానికి వెళుతున్న గొల్ల వీరేష్ బైక్‌ను కర్నూలు వైపునకు వెళ్తున్న కారు నెంబర్ ఎపి21ఏఎల్ 6489గల కారు ఢీకొని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గొల్ల వీరేష్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు గొల్ల వీరేష్‌కు భార్య, ముగ్గురు కుమారులు సంతానం. ఈ ప్రమాదంలో అదే దారిలో వెళుతున్న మరో వ్యక్తి బైకును, కారు ఢీకొన్న బైకులు రెండు ఢీ కొన్న ప్రమాదంలో ఆ బైక్ పైన వెళుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమాచారం అందుకున్న పోలీసులు, రోడ్డు సేఫ్టీ వెహికల్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని వెంటనే కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు గొల్ల వీరేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోడుమూరు ప్రభుత్వాసుపత్రికి చేర్చారు. కోడుమూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

దేవర ఉత్సవాలనాడే రోడ్డు ప్రమాదం : కాగా ప్యాలకుర్తి స్టేజి సమీపంలో గత కొన్ని నెలల కిందట జరిగిన వరుస రోడ్డు ప్రమాదాలలో దాదాపుగా 12 మంది దాకా మృత్యువాత పడ్డారు. దీంతో పాలకుర్తి గ్రామస్తులు వరుస రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో మారెమ్మ అమ్మవారి దేవర మహెూత్సవం జరపాలని అప్పటినుంచి సంకల్పించారు. ఈ మేరకు మండలంలోని పాలకుర్తి గ్రామంలో బుధవారం మారెమ్మ అమ్మవారు దేవర ఉత్సవాలను గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలో దేవర మహెూత్సవాలను పురస్కరించుకొని ప్రతి ఇంట బంధువులు, స్నేహితుల కోలాహలంతో గ్రామం అంతా సందడి నెలకొంది.ప్రతి ఇంటి నుండి అమ్మవారి బోనాలతో గ్రామస్తులు ఊరేగింపుగా వెళ్లి మారెమ్మ అమ్మవారికి మొక్కులు చెల్లించారు. గ్రామంలో జరుగుతున్న మారెమ్మ అమ్మవారి దేవర మహెూత్సవాల రోజున తిరిగి పాలకుర్తి గ్రామ స్టేజీ వద్ద రోడ్డు ప్రమాదం జరిగి ఒక వ్యక్తి మృతి చెందిన ప్రమాదం జరిగిన సంఘటన తెలుసుకున్న గ్రామస్తులంతా ఉలిక్కిపడ్డారు. తమ గ్రామ సమీ పంలో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా దేవర మహెూత్సవం చేస్తే, భవిష్యత్తులో గ్రామ పరిధిలో ప్రమాదాలు జరగకుండా ఉంటాయని ఎంతో నమ్మ కంతో దేవర మహెూత్సవం నిర్వహించడం గమనార్హం.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

విశాలాంధ్ర - నందవరం: మిట్ట సోమాపురం గ్రామానికి చెందిన బోయ చిన్నా ఈరన్న (55) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వివరాల మేరకు.. గ్రామానికి చెందిన ఈరన్న పనిపై గుడిపాడు గూడూరు మధ్య ఆటో ప్రయాణిస్తున్న సందర్భంగా ఆటో నుండి జారీ కింద పడడంతో తీవ్ర గాయాలు అవడంతో ప్రభుత్వం ఆసుపత్రి తరలించాగా చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బివి ఈరన్న మట్టి ఖర్చులకు గాను రూ. 10వేల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని గ్రామ టిడిపి యువ నాయకులు, ఎంపిటిసి బోయ వీరేష్ తెలిపారు. మృతుడు కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. బొజ్జన్న, లింగన్న, భాస్కర్, వీరేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఈ నెల 12 నుండి 20వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను 76 సెంటర్లలో పకడ్బందీగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య సంబధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ముందస్తు ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ పరీక్షల నిర్వహణకు ఆయా శాఖల అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రం వద్ద అన్ని ఏర్పాట్లు ఆయా శాఖల అధికారులు చూసుకోవాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో విధులు నిర్వహించి పరీక్షలను పకడ్బందీగా విజయవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐఓ గురువయ్య శెట్టి, డివిఈఓ సురేష్ బాబు, జెడ్పీ సీఈవో నాసరా రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి శాంతికల, ఏపీ ఎస్పీడీసీఎల్, లేబర్ డిపార్ట్మెంట్, ఏపీఎస్ఆర్టీసీ, జిల్లా విద్యాశాఖ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుప్పకూలిన ఓవర్‌హెడ్ ట్యాంక్

విశాలాంధ్ర - మంత్రాలయం: స్థానిక రాఘవేంద్ర నగర్ కాలనీలో ఉన్న ఓవర్, ట్యాంక్ బుధవారం ఒక్క సారిగా కుప్పకూలింది. ఆ సమయంలో అక్కడ ఎవరు లేకపోవడంతో ఎలాంటి ప్రాణా పాయం జరుగలేదు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ట్యాంక్‌లోని నీరంతా వృధాగా పారిపోయాయి.

విజేతలకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: శ్రీశ్రీశ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి మహెూత్సవాన్ని పురస్కరించుకొని ఎద్దుల బండలాగుడు పోటీలను మండల పరిధిలోని అమకతాడు గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ పోటీలకు 6 పళ్ళ విభాగానికి చెందిన ఎద్దుల జతలు పాల్గొన్నాయి. బండలాగుడు పోటీల్లో హెూరాహూరిగా తలపడి కర్నూలు జిల్లా తాండ్రపాడు కు చెందిన వరలక్ష్మి వృషభలు మొదటి బహుమతి రూ.30 వేలు, మిడుతూరు మండలం పెద్దకోటల గ్రామానికి చెందిన నారాయణరెడ్డి వృషభలు రెండవ బహుమతి రూ.20 వేలు, రాయల్ చెరువు మండలం పసుపల గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి వృషభలు మూడో బహుమతి రూ.10 వేలు నగదును గెలుపొందిన విజేతలకు ఆలయ ధర్మకర్త వెంకటేశ్వర్లు, సర్పంచ్ భర్త బాలమిన్నెల, గ్రామ పెద్దలు శేఖర్ రెడ్డి, సుధాకర్, వెంకటేశ్వర్లు తదితరులు నగదును అందజేశారు. సాయంకాలం 5 గంటలకు నందికోలా సేవ బ్రహ్మోత్సవం, ఉత్సవ విగ్రహములు ఊరేగింపు గ్రామ పురవీధులలో సీతారాముల వారి చెక్కభజనతో భక్తులు గ్రామ ప్రజలు పాల్గొని కాయ కర్పూరంతో ఉత్సవ విగ్రహ స్వామివార్లకు పూజలు నిర్వహించారు. నేడు న్యూ క్యాటగిరి బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలి

విశాలాంధ్ర - ఓర్వకల్లు: సీఎం చంద్రబాబు నాయుడు మహిళలకు పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యేకి గౌరు చరిత రెడ్డి అన్నారు. బుధవారం ఓర్వకల్లు మండల కేంద్రంలోని పొదుపు ఐక్య సంఘం వారి ఆధ్వర్యంలో మహిళా సమాఖ్యలో ఉచితంగా మహిళలకు నేర్పించిదానికి ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై బ్యూటిషన్ కోర్సును ప్రారంబించారు. ఈ సందర్భంగా మహిళలు స్వశక్తితో ఎదగాలంటూ ఇలాంటి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, తహసీల్దార్ విద్యాసాగర్ ఎంపీడీఓ శ్రీనివాసులు, పొదుపు ఐక్య సంఘం అధ్యక్షురాలు విజయ భారతి, టీడీపీ నాయకులు గోవిందారెడ్డి గుట్ట పడు సర్పంచ్ మోహనరెడ్డి, తలారి విజేయుడు, షంషుద్దీన్, యోసేపు పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల్లేకుండా నిర్వహిస్తున్న సెంటర్ల అనుమతులు రద్దు చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా స్కిన్ కు సంబంధించిన అన్ని వైద్య పరీక్షలు, వైద్యం నిర్వహిస్తున్న కలర్స్, అనూస్, మిస్టీ వంటి స్కిన్ అండ్ ఎయిర్ క్లినిక్ సెంటర్ల అనుమతులను రద్దుచేసి వాటి నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో డీఎంహెచ్ఓ కార్యాలయ ఏవో అరుణ కుమారీకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్నలు మాట్లాడుతూ కలర్స్ అనూస్ మిస్తి లాంటి కార్పొరేట్ సంస్థలు రంగురంగుల ప్రకటనలతో మీ మొహం అందంగా మారుస్తాం, మంచి కలర్ తెప్పిస్తాం, వెయిట్ లాస్ చేస్తాం, బట్టతలకు హెయిర్ ప్లాంటేషన్ చేసి జుట్టు మొలిపిస్తాం అని కలర్ కలర్ ప్రకటనలతో అమాయక ప్రజలను మోసం చేస్తూ వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారని వార్తలు తెలిపారు. గతంలో కలర్స్‌లో వైద్యం తీసుకున్నవారు అనేక సైడ్ ఎఫెక్ట్స్‌తో ప్రాణాలు కోల్పోయిన సంఘటన ఉన్నాయని, ఇలాంటి సంస్థలు కర్నూలులో విచ్చలవిడిగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. డబ్బులు లేకపోయినప్పటికీ అప్పులు చేయించి, నెలకంతు వారిగా డబ్బులు చెల్లించండి అని అప్పుల ఊబిలోకి నెట్టి వేస్తున్నాయన్నారు. ఇలాంటి యాజమాన్యాలపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి, ఈ సెంటర్లను సీజ్ చేయాలన్నారు.

యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: రాయలసీమ యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం యూనివర్సిటీ పరిపాలన విభాగం ముందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీలో అనేక సమస్యలు తాండవం చేస్తున్నాయని అన్నారు. వర్సిటీలో టీచింగ్ సిబ్బంది లేక నాణ్యమైన విద్యా అందక, విద్యా ప్రమాణాలు అడుగున పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.యూనివర్సిటీ లోని ఇంజనీరింగ్ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా విధులు ప్రిన్సిపాల్ రాజీనామా చేయడంతో, దాదాపు నెలలు గడుస్తున్నా, ప్రిన్సిపాల్ ను భర్తీ చేయడం లేదని, వెనక ఉన్న అంతర్యమేమిటని ప్రశ్నించారు. ఇంఛార్జ్‌ల పాలనతో పరిపాలన కుదేలు అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్సిటీ లో క్యాంపస్ నెట్ వర్క్ సెంటర్ నిరుపయోగంగా ఉందని, దానిని ఉపయోగంలోకి తెచ్చి, విద్యార్థులకు వైఫై సౌకర్యం కల్పించాలన్నారు. యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో యూనివర్సిటీ పరిపాలన విభాగాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అలీ, భరత్, ఈశ్వర్, మహేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పారామెట్ ఉద్యోగికి ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర – పత్తికొండ: సంచార పశు ఆరోగ్య సేవా సంస్థ పత్తికొండ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న పారామెట్ జయకృష్ణకు ఉద్యోగ భద్రత కల్పించాలని వెటర్నటీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు హర్షవర్ధన్ డిమాండ్ చేశారు. బుధవారం పత్తికొండ పశు ఆసుపత్రి ఆవరణంలో విలేకరులతో మాట్లాడుతూ పారామెట్ ఉద్యోగి జయ కృష్ణకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వేరొకరి స్వార్థ ప్రయోజనాల కోసం మరొక కాంట్రాక్టు ఉద్యోగిని బలి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. గత ప్రభుత్వ పాలనలో జీవిఆర్ సంస్థలో ఎలాంటి ఆటంకాలు లేకుండా సేవలందించిన సంచార పశు ఆరోగ్య సేవ సంస్థ ప్రభుత్వం మారిన తర్వాత జీవిఆర్ సంస్థ నుండి భవ్య సంస్థ ప్రైవేట్ ఏజెన్సీ ఈ కాంట్రాక్ట్ దక్కించుకున్నారని తెలిపారు. పశుసంవర్ధక శాఖ సంచార ఆరోగ్య సేవలో పత్తికొండలో విధులు నిర్వహిస్తున్న ఓ చిరు ఉద్యోగిపై ఓ బడా వ్యక్తి రికమండేషన్‌తో వచ్చిన వ్యక్తి కోసం సక్రమంగా ఉద్యోగం నిర్వహిస్తున్న జయకృష్ణను వేధింపులకు గురి చేయడం మంచిది కాదన్నారు. ఆ వ్యక్తి కోసం జయకృష్ణ ను చిత్తూరు జిల్లాకు వెళ్లాలని లేకపోతే ఉద్యోగం మానేయమని చెప్పడం బాధాకరమన్నారు. బాధిత ఉద్యోగి మాట్లాడుతూ తమ కుటుంబ పోషణ భారం తనపై ఉందని, తన అభ్యర్థనను మన్నించాలని ఉన్నత అధికారులను వేడుకున్నా తాము చెప్పింది చేయాలని, లేకపోతే ఉద్యోగం మానేయ్ అంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై భవ్య సంస్థ కర్నూలు జిల్లా మేనేజర్ అశోక్ ను వివరణ కోరగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అలా చెప్పామని, అధికారులతో చర్చించి జయకృష్ణకు ఉద్యోగ భద్రత కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.

అల్లూరి సీతారామరాజు ఓ పోరాట స్ఫూర్తి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు: అల్లూరి సీతారామరాజు ఒక పోరాట స్ఫూర్తి అని, వారి ధైర్య సాహసాలు యువతకు ఆదర్శనీయం అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కొనియాడారు. బుధవారం అల్లూరి సీతా రామ రాజు వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్ మిని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి అని, ఆయన జరిపిన పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు. సమాజం కోసం ప్రాణాలు అర్పించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని చాటుకున్న విప్లవ వీరుడన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతా రామరాజు స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత కలిగి ఉండాలన్నారు. అల్లూరి సీతారామరాజు ను ఆదర్శంగా తీసుకొని దేశ, సమాజ సేవలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలన్నారు. అల్లూరి సీతారామ రాజు చరిత్రను విద్యార్థులు అంతా తప్పకుండా తెలుసుకోవాలని, అల్లూరి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకోవాలని కోరారు. అల్లూరి సీతారామరాజు 1897 సంవత్సరం లో జన్మించి కేవలం 27 ఏళ్ల మాత్రమే జీవించి సమాజం కోసం ప్రాణాలు అర్పించారని తెలిపారు.దేశం కోసం, అడవి బిడ్డల సంక్షేమం కోసం పోరాడిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అన్నారు. అప్పట్లో బ్రిటిష్ వారు మన్యంలో ఉన్న గిరిజనులను ఎన్నో ఇబ్బందులకు గురిచేసేవారని, అడవి లో ఉండే ఉత్పత్తులు సేకరించి అమ్ముకునే వారిపై దమనకాండ చేస్తుండగా బ్రిటిష్ వారిపై వివిధ రకాలుగా పోరాడి వారికి విముక్తి కల్పించిన వ్యక్తి అల్లూరి అన్నారు. ఆయన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని దేశ యువత ముందుకు సాగాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ,సిపిఓ హిమప్రభాకర్ రాజు, కలెక్టరేట్ ఏఓ విజయశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, జిల్లా టూరిజం అధికారి విజయ,జిల్లా కో-ఆపరేటివ్ అధికారి రామాంజనేయులు పాల్గొన్నారు.

ఉషూ వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర – కర్నూలు: జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సహకారంతో పెద్ద మార్కెట్లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉషూ వేసవి శిక్షణ శిబిరాన్ని బుధవారం క్రీడల అభివృద్ధికారి బి.భూపతిరావు లాంచనంగా ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రసంగించారు. చిన్నారులు శిక్షణ శిబిరాలను సభ్యులను చేసుకోవాలని తమ సమయాన్ని వృధా చేసుకోకుండా ఉదయం వేళలో ఇలాంటి శిక్షణ శిబిరాల పాల్గొని సాయంత్రం సమయాలలో మీకు నచ్చిన వాటిలో శిక్షణ పొందాలని ఆయన తెలిపారు. ఇలాంటి శిక్షణ శిబిరాలు క్రీడాకారులకు తొలిమెట్టి లాంటివని క్రమం తప్పకుండా ఇలాంటి శిబిరాలలో పాల్గొనడం ద్వారా మంచి క్రీడాకారులుగా రాణిస్తారని ఆయన తెలియజేశారు. అనంతరం శిక్షణ శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులకు అల్పాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి జి.శ్రీనివాసులు, జిల్లా ఉషూ సంఘం కార్యదర్శి టి.శ్రీనివాసులు, టైక్వాండో మాస్టర్ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

పనుల నాణ్యతపై సమీక్ష సమావేశం

విశాలాంధ్ర – సి.బెళగల్: 2025 -26 సంవత్సరానికి డిమాండ్లు చేపట్టిన పనుల నాణ్యతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలోబుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ, 2025-26 ఆర్థిక సంవత్సరానికి హార్టికల్చర్ రైతుల వివరాలు, శాంక్షన్‌లో ఉన్న ఫారం ఫారం ఫండ్స్ పూర్తి చేయుట, సోప్ ఫిట్స్,పశువుల తొట్లు, మినీ గోకులాలు, హార్టికల్చర్ పేమెంటు, లేబర్ రిపోర్టు, జనరేషన్, మూడు రోజుల పేమెంట్స్, ఎన్ఎంఎంఎస్, మస్టర్ హాజరు, డిమాండు, వర్క్ లోకేషన్ మరియు పనుల నాణ్యత, తదితర అంశాలపై, ఈ కార్డు రిజిస్ట్రేషన్ గూర్చి చర్చించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాణెమ్మ, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కె.మద్దిలేటి, ఏపీఎం రమేష్, సీసీలు, ఏపీఓ రామన్న, జేఈ రంగస్వామి, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్స్, మేటీలు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమక్షంలోనే రీసర్వే చేయాలి

విశాలాంధ్ర – నందవరం: రైతుల సమక్షంలోనే భూ రీ సర్వే చేయాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తెలిపారు. బుధవారం ముగతి గ్రామంలో రీసర్వే పైలట్ ప్రాజెక్టుగా రెండో విభాగంలో ఎన్నికైన ముగతి గ్రామంలో రీ సర్వేను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి పరిశీలించారు. రైతులు ఎలాంటి అపోహలకు పోకుండా రెవెన్యూ అధికారులు సమాచారం ఇచ్చిన తర్వాతే సర్వే నెంబర్ల ప్రకారం సర్వేకు హాజరై తమ వద్ద ఉన్న రికార్డులను సమర్పించి, రీసర్వేకు సహకరించాలన్నారు. రైతుల సమక్షంలోనే సర్వే చేయాలని, రైతులు భూతాగాధాలు లేకుండా సామరస్యంగా రీసర్వేను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీనివాస రాజు, తదితరులు పాల్గొన్నారు.

వొకేషనల్ కళాశాలలో అల్లూరి వర్ధంతి

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్: స్థానిక బి.క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో బుధవారం నాడు ప్రిన్సిపల్ డాక్టర్ యస్ నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి ప్రిన్సిపల్, లెక్చరర్స్, అడ్వకేట్ శ్రీధర్, తైక్వాండో కోచ్ సతీష్ పూల మాల వేసి ఘనమైన నివాళులర్పించారు. భారత దేశంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాటు చేసిన భారతీయ విప్లవకారుడు అల్లూరి సీతారామరాజు అని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ రామకృష్ణ, విజయశేఖర్, మల్లికార్జున, కృష్ణ మోహన్, సోమేష్, ఉల్గోజి రావు, నాన్ టీచింగ్ సిబ్బంది సత్యానందం, భాస్కర్ పాల్గొన్నారు.

ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 332వ ఆరాధన గురుపూజ మహోత్సవాలు బుధవారం ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వరూపనగర్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారికి వేకువజాము నుంచే ఆలయ పూజారులు గణపతి పూజ, అభిషేకాలు, సహస్రనామ అర్చనలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షుడు ప్రముఖ శిల్పి దురుగడ్డ రవీంద్ర చారి, ఆలయ కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు, యువజన సంఘం సభ్యులు,విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభకు పట్టం: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఆళ్లగడ్డ కాళికామాత ఆలయ మహిళా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దురుగడ్డ సావిత్రమ్మ మాట్లాడారు. పట్టుదల, శ్రమ, కృషి ఉంటే ఉన్నతమైన మార్కులు సాధించవచ్చని విద్యార్థులు నిరూపించారన్నారు.

వడదెబ్బతో ఎంపీటీసీ మృతి

విశాలాంధ్ర – పెద్దకడబూరు : మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామ ఎంపీటీసీ-2 చెవుల బడెమ్మ (64) వడదెబ్బతో బుధవారం మృతి చెందారు. మృతురాలు బడెమ్మ పొలం పనికి వెళ్లి వడదెబ్బకు కుప్పకూలి పోయింది. చుట్టుపక్కల వారు గ్రామంలోకి తీసుకొని వచ్చి వైద్యం చేయించినా ఫలితం లేక మృతి చెందారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చిన్నతుంబళం గ్రామంలో వైసీపీ తరుపున ఎంపీటీసీ - గా బడెమ్మ పోటీ చేసి విజయం సాధించారు. మృతురాలికి నలుగురు కుమారులు ఉన్నారు. ఎంపీటీసీ-2 బడెమ్మ మృతికి ఎంపీపీ శ్రీవిద్య, జెడ్పీటీసీ రాజేశ్వరి, వైస్ ఎంపీపీలు ఇర్ఫాన్ దేశాయ్, ముత్తమ్మ, ఎంపీడీవో ప్రభావతి, ఈఓఆర్డీ జయరాముడు, మాజీ ఎంపీటీసీ కేపీ యల్లప్ప తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. బడెమ్మ ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని ఆకాంక్షించారు.

దళిత జనబాంధవుడు దామోదరం సంజీవయ్య

విశాలాంధ్ర – కర్నూలు సిటీ : దళిత జనబాంధవుడు దామోదరం సంజీవయ్యని కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని బాష కొనియాడారు. దామోదరం సంజీవయ్య 53వ వర్ధంతి సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఆ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా షేక్ జిలాని బాష మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య నలుగురు ప్రధానమంత్రుల క్యాబినెట్లో మంత్రిగాను, రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగాను, రాష్ట్ర ముఖ్యమంత్రిగా అత్యున్నత పదవులు అలంకరించారని ఆయన ఎలాంటి ఆస్తులు సంపాదించలేదని అలాంటి మహోన్నత వ్యక్తి కర్నూలు జిల్లాలో జన్మించడం మనకు ఎంతో గర్వకారణమని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం.సుధాకర్ బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు, కోడుమూరు కోఆర్డినేటర్ అనంత రత్నం మాదిగ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి.బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్సీ బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, జిల్లా మహిళ కాంగ్రెస్ ఎస్ ప్రమీల, ఎ.వెంకట సుజాత కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుభాన్, జి.వెంకట స్వామి, షేక్ రియాజుద్దీన్, ఈ లాజరస్, సయ్యద్ ఖాద్రి పాష, సయ్యద్ నవీద్, అబ్దుల్ హై, డబ్ల్యూ సత్యరాజు, ఎం.సౌలురాజు, బి.సుబ్రహ్మణ్యం, బీటీ స్వామి, ఐఎన్టీయూసీ సెక్రెటరీ ఆర్.ప్రతాప్, డి.సంజీవయ్య, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మిక నిర్మూలనకై ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్: కర్నూలు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మరియు న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జి. కబర్ధి,కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాధ్, అసిస్టెంట్ కమీషనర్ అఫ్ లేబర్ ఆఫీసర్ సాంబశివరావు, ఐ సి డి ఎస్, ప్రాజెక్ట్ డైరెక్టర్ నిర్మల ,కర్నూలు చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, డిస్ట్రిక్ ఎడ్యుకేషన్ ఆఫీస్ డిసిబి సెక్రటరీ నాగరాజు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ జుబేదాబేగం బాల కార్మికులను గుర్తించడానికి ప్రత్యక్షంగా కదం కదిపారు. సంబంధిత శాఖ అధికారులు, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రాజెక్ట్ మేనేజర్, జాతీయ బాల శ్రమ ప్రాజెక్ట్, కర్నూలు, జిల్లా ప్రొబేషనరీ అధికారి, కౌన్సెలర్, సివిల్ సొసైటీ వారు, పోలీసు, జువెనైల్ సంక్షేమం మొదలైన అధికారుల సహకారంతో కర్నూలు పట్టణంలో బృందంగా వెళ్ళి పాతబస్టాండ్, రాజ్ విహార్, పెద్ద మార్కెట్, ఆనంద్ థియేటర్, భూపాల్ కాంప్లెక్స్ మొదలగు ఏరియాలలో, షాప్స్ లలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఐదు మంది బాల కార్మికులను గుర్తించి వారికి వల్లి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. జిల్లాను బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దాడానికి సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేయాలని చెప్పారు.

కారు.. బైకు.. ఢీ

• ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు • ప్యాలకుర్తి వద్ద రోడ్డు ప్రమాదం

విశాలాంధ్ర – కోడుమూరు : కర్నూలు-కోడుమూరు రహదారిలోని ప్యాలకుర్తి గ్రామ స్టేజి సమీపంలో కారు – బైకు ఢీకొన్న ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా మరొక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం సాయంత్రం కర్నూలు రహదారిలోని ప్యాలకుర్తి స్టేజి వద్ద కారును ఢీకొన్న ప్రమాదంలో బైక్‌పై వెళుతున్న ఆస్పరి మండలం వలుకూరు బండ గ్రామానికి చెందిన గొల్ల వీరేష్ (35) అనే వ్యక్తి మృతి అక్కడికక్కడే మృతి చెందాడు.అదే దారిలో మరో బైక్‌పై వెళుతున్న మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. బుధవారం సాయంత్రం కర్నూలు వైపు నుంచి బైక్ నెంబర్ ఏపీ 39 జేపీ 4413 నెంబర్ గల బైక్‌ఇపైన పలుకూరు బండ గ్రామానికి వెళుతున్న గొల్ల వీరేష్ బైక్‌ను కర్నూలు వైపునకు వెళ్తున్న కారు నెంబర్ ఎపి21ఏఎల్ 6489గల కారు ఢీకొని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గొల్ల వీరేష్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు గొల్ల వీరేష్‌కు భార్య, ముగ్గురు కుమారులు సంతానం. ఈ ప్రమాదంలో అదే దారిలో వెళుతున్న మరో వ్యక్తి బైకును, కారు ఢీకొన్న బైకులు రెండు ఢీ కొన్న ప్రమాదంలో ఆ బైక్ పైన వెళుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమాచారం అందుకున్న పోలీసులు, రోడ్డు సేఫ్టీ వెహికల్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని వెంటనే కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు గొల్ల వీరేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోడుమూరు ప్రభుత్వాసుపత్రికి చేర్చారు. కోడుమూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

దేవర ఉత్సవాలనాడే రోడ్డు ప్రమాదం : కాగా ప్యాలకుర్తి స్టేజి సమీపంలో గత కొన్ని నెలల కిందట జరిగిన వరుస రోడ్డు ప్రమాదాలలో దాదాపుగా 12 మంది దాకా మృత్యువాత పడ్డారు. దీంతో పాలకుర్తి గ్రామస్తులు వరుస రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో మారెమ్మ అమ్మవారి దేవర మహోత్సవం జరపాలని అప్పటినుంచి సంకల్పించారు. ఈ మేరకు మండలంలోని పాలకుర్తి గ్రామంలో బుధవారం మారెమ్మ అమ్మవారు దేవర ఉత్సవాలను గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలో దేవర మహోత్సవాలను పురస్కరించుకొని ప్రతి ఇంట బంధువులు, స్నేహితుల కోలాహలంతో గ్రామం అంతా సందడి నెలకొంది.ప్రతి ఇంటి నుండి అమ్మ వారి బోనాలతో గ్రామస్తులు ఊరేగింపుగా వెళ్లి మారెమ్మ అమ్మవారికి మొక్కులు చెల్లించారు. గ్రామంలో జరుగుతున్న మారెమ్మ అమ్మవారి దేవర మహోత్సవాల రోజున తిరిగి పాలకుర్తి గ్రామ స్టేజీ వద్ద రోడ్డు ప్రమాదం జరిగి ఒక వ్యక్తి మృతి చెందిన ప్రమాదం జరిగిన సంఘటన తెలుసుకున్న గ్రామస్తులంతా ఉలిక్కిపడ్డారు. తమ గ్రామ సమీ పంలో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా దేవర మహోత్సవం చేస్తే, భవిష్యత్తులో గ్రామ పరిధిలో ప్రమాదాలు జరగకుండా ఉంటాయని ఎంతో నమ్మ కంతో దేవర మహోత్సవం నిర్వహించడం గమనార్హం.

గాలి వాన బీభత్సం

విశాలాంధ్ర – మిడుతూరు : మండల కేంద్రంలో సాయంత్రం గాలివాన బీభత్సానికి బస్టాండ్ కూడలిలో ఉన్న వేప చెట్టు నేలకొరిగిన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. బస్టాండ్ కూడలిలో ఉన్న పెద్ద వేప చెట్టు సాయంత్రం కురిసిన గాలివానకు నేలకొరకడంతో చెట్టు కింద ఉన్న ద్విచక్ర వాహనాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. వేపచెట్టు విద్యుత్ స్తంభంపై పడడంతో మిడుతూరు గ్రామంలో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. ఈ సంఘటనలో ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకపోవడంతో గ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర కర్నూలు ఎడ్యుకేషన్: జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయుల కు 40 రోజుల ఉచిత ఆన్లైన్ ఆంగ్ల భాష బోధన తరగతులు జిల్లా విద్యాశాఖ అధికారి సహకారంతో జిల్లా ఉపాధ్యాయులకు 40 రోజుల ఉచిత ఆన్లైన్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. ఈ ప్రోగ్రామ్‌లో భాగంగా ఒక రోజు ఒరిఏన్టేషన్ కార్యక్రమంను కర్నూలు కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 450 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, ట్రైనర్ రామేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఈ తరగతుల ముఖ్య ఉద్దేశ్యం గవర్నమెంట్ పాఠశాల లో చదివే ప్రతి విద్యార్థి కూడా తెలుగు మాట్లాడినట్టు ఇంగ్లీష్ మాట్లాడేలా చేయటం అన్నారు. ఉపాధ్యాయులు ఎంతో శ్రద్ధ గా తరగతులు కు హాజరు కావడం పట్ల వారు సంతోషంను వ్యక్తం చేశారు, ఆయన ఇప్పటి వరకు తెలంగాణ లో 33 జిల్లా ల్లో 53 వేల ఉపాధ్యాయులకు ఈ తరగతులు పూర్తి చేశా మని అదే విధంగా ఆంధ్రప్రదేశ్ లో ని గవర్నమెంట్ స్కూల్ లో చదివే ప్రతి విద్యార్థి తెలుగు మాట్లాడువిధంగా ఇంగ్లీష్ ను మాట్లాడేల చేయడం అని, ఇందులో భాగంగా మొదట విశాఖపట్నం, అన్నమయ్య, అనంతపురం శ్రీ సత్యసాయిజిల్లాల్లో, జిల్లా విద్యా శాఖ సహకారంతో ఈ కార్యక్రమం అమలు చేయడం జరిగింది అని తెలిపారు. ప్రస్తుతం కర్నూలు, నంద్యాల జిల్లా ప్రభుత్వా ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నారు. దాదాపు 2500 మంది టీచర్స్ ప్రతి రోజు ఆన్లైన్ క్లాస్ కు హాజరు ఔతున్నారు. ప్రభుత్వ సహకారంతో మిగతా జిల్లా ల గవర్నమెంట్ టీచర్స్ కి కూడా ఈ శిక్షణ అందిస్తామన్నారు, ఈ అవకాశం ఇచ్చిన కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.సామెల్ పాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాల్గొని ఈ సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు సద్వినియోగపరచుకోవాలని అన్నారు జిల్లా సద్గురు అధ్యక్షులు డాక్టర్ కె.వేణుగోపాల్ ఇది మహత్తరమైన కార్యక్రమాన్ని కొనియాడారు, ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రోత్సహించిన ఏఎంఓ, డివిజనల్ టూరిజం అధికారి లక్ష్మీనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు అందరూ రామేశ్వర్ గౌడ్‌ను శాలువాలతో సత్కరించారు.

దేవర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర – నందవరం: మండల పరిధిలోని నాగలదిన్నె, కనకవీడు గ్రామాల్లో దేవర సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి దేవర పర్యటించారు. మొదట గ్రామ దేవతలను సందర్శించి, ప్రత్యేక పూజలు చేసి, మొక్కలు తీర్చుకున్నారు. నాగలదిన్నె ఊరి దేవర, కనకవిడులో పెద్దమ్మ, మారెమ్మ అవ్వల దేవర జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామదేవతలు ఆశీస్సులతో గ్రామాల్లో సకాలంలో వర్షాలు కురవాలని, దింతో పంటలు అధిక దిగుబడి వస్తుందని, పంటలు బాగా పంటితే రైతన్నలు, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటున్నానన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు డబ్బా ఈరన్న, రంగయ్య శెట్టి, కిషోర్, సుదీర్, సర్పంచ్ తిమ్మప్ప, మంగళి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బ్రహ్మయ్య ఆరాధనోత్సవాలు

విశాలాంధ్ర – హొళగుంద: మండలంలోని పెద్దహ్యాటలో బుధవారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మయ్య ఆరాధన ఉత్సవం ఘనంగా జరిగింది. స్వామివారికి పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు నిర్వహించారు. భక్తులకు పూజారులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు రాత్రి భజన కార్యక్రమాలు జరిగాయి. దూర ప్రాంతాల నుండి వచ్చి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

మంత్రాలయం పీఠాధిపతికి తులాభారం

విశాలాంధ్ర – మంత్రాలయం: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి పీఠాధిపతి సుబు దేంద్ర తీర్థులకు కర్ణాటక రాష్ట్రానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ తన కుటుంబ సభ్యులతో కలిసి బియ్యం కందిపప్పు దినుసులతో పీఠాధిపతికి తులాభారం నిర్వహించారు. వీరికి మఠం పీఠాధిపతులుశేష వస్త్ర ఫల పుష్ప మంత్రాక్షల ఇచ్చే ఆశీర్వదించారు. వీరి వెంట శ్రీ మఠం అధికారులు తదితరులు ఉన్నారు.

బీజేపీలోకి వంద కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర – తుగ్గలి: మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో వంద కుటుంబాలు ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి ఆధ్వర్యంలో కోయిలకొండ రంగయ్య సమక్షంలో వైసీపీని వీడి బీజేపీ కండువాను వేసుకున్నారు. తరాలు మారినా తలరాతలు మారని గ్రామం రాంపల్లి అని, ఇంతమంది నాయకులు మారినా మాగ్రామ ప్రధాన దారిని బాగుచేయలేక పోయారన్నారు.అందుకు విసుగు చెంది బీజేపీలోకి చేరినట్లు గ్రామస్తులు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నరేంద్ర మోదీ సేవలకు ఆకర్షితులై ఒక్క రాంపొల్లి గ్రామంలో వంద కుటుంబాలు పార్టీలోకి చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో ప్రధాన రహదారి చాలా అధ్వాన్నంగా ఉందన్నారు. నేటితో రాంపల్లి గ్రామ దశ మారబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రామకృష్ణ, పత్తికొండ నాయకులు గోవర్ధన నాయుడు, తుగ్గలి మండల అధ్యక్షుడు టైలర్ లక్ష్మన్న,మాజీ అధ్యక్షుడు ఎద్దులదొడ్డి లక్ష్మన్న పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.